ఫైనాన్స్ కంపెనీని మోసం చేసిన..
దంపతుల అరెస్టు: నగదు సీజ్

మల్కాజిగిరి, మార్చి 21: బంగారం తాకట్టు పెడతామని నమ్మించి.. ఫైనాన్స్ కంపెనీ బ్రాంచ్ మేనేజర్‌ను బురిడీ కొట్టించిన దంపతులను మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నగదు, కారు సీజ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మౌలాలీకి చెందిన శ్యాంకుమార్(35), దాసరి రజినీ అలియాస్ దీకొండ వర్షిని(32) భార్యాభర్తలు. గతంలో వీరు కీసర నాగారంలోని కొసమట్టం సంస్థ నుంచి రూ.14.70 లక్షలు, కుషాయిగూడలోని ముత్తూట్ ఫైనాన్స్ నుంచి రూ.14.90 లక్షలు బంగారం తాకట్టు పెడతామని నమ్మించి రుణం తీసుకున్నారు. ఇదిలా ఉండగా.. తాజాగా, ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని కేఎల్ఎం ఆక్సివా ఫైనాన్స్ కంపెనీ బ్రాంచికి ఈనెల 16న ఉదయం శ్యామ్‌కుమార్, దాసరి రజినీ వెళ్లారు. అక్కడ బ్రాంచ్ మేనేజర్ లావణ్యను కలిసి.. ఆధార్ కార్డులు చూపించి.. భార్యాభర్తలుగా పరిచయం చేసుకున్నారు. మా వద్ద 382 గ్రాముల బంగారం ఉన్నదని, ఆ బంగారం తాకట్టు పెట్టుకుని రుణం ఇవ్వాలని కోరారు. బ్రాంచ్ మేనేజర్ లావణ్య పూర్తి వివరాలు తెలుసుకోగా.. ఆ బంగారం ఇప్పటికే ఓరో ఫైనాన్స్ కంపెనీ (ఆన్‌లైన్)లో తాకట్టు పెట్టి రుణం తీసుకున్నట్లు గుర్తించారు. ఓరో ఫైనాన్స్ కంపెనీలో తాకట్టు (లోన్)లో ఉన్న బంగారానికి డబ్బు రూ.14,85,551 లక్షలు చెల్లించి, బంగారం విడిపించుకొని వచ్చి.. తాజాగా ఇక్కడ తాకట్టు పెడతామని బ్రాంచ్ మేనేజర్ లావణ్యను నమ్మించారు. ఈ దంపతుల మాయమాటలు నమ్మిన బ్రాంచ్ మేనేజర్ డబ్బులు ఇవ్వడంతో వెళ్లిపోయారు. నగదు తీసుకుని వెళ్లిన దంపతులు బంగారంతో తిరిగి రాలేదు. తీసుకున్న రుణం డబ్బును కూడా సంస్థలో డిపాజిట్ చేయలేదు. ఈ విషయాన్ని లావణ్య రీజినల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గురువారం శ్యాంకుమార్, వర్షినిని అరెస్టు చేశారు. వీరి అకౌంట్‌లో ఉన్న రూ.11 లక్షలను సీజ్ చేయడంతోపాటు రూ.20లక్షల విలువైన కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు.

వేధింపులపై ఫిర్యాదు చేయండి: సీపీ తరుణ్‌జోషి

సిటీబ్యూరో, మార్చి 21 (నమస్తే తెలంగాణ): బాలికలు, యువతులు, మహిళలను వేధించే పోకిరీలపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ తరుణ్‌జోషి తెలిపారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు గత నెల 16 నుంచి 29వ తేదీ వరకు వచ్చిన ఫిర్యాదులు, షీ టీమ్స్ డెకాయి ఆపరేషన్లలో పట్టుబడ్డ పోకిరీలకు ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో డీసీపీ ఉషావిశ్వనాథ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో ఫోన్లు, వాట్సాప్, ఇతర సోషల్‌మీడియా యాప్‌ల ద్వారా వేధించినట్లు వచ్చిన ఫిర్యాదులతో 42 కేసులు, నేరుగా వేధించిన ఘటనల్లో 88 కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. ఇందులో 4 క్రిమినల్ కేసులు, 63 పెట్టీ కేసులు, 55 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి విడిచిపెట్టినట్టు పేర్కొన్నారు.

చంపుతాడనే భయంతోనే చంపేశాం

వీడిన మల్లికార్జున్ హత్య మిస్టరీ
వివరాలు వెల్లడించిన ఎల్బీ నగర్ ఏసీపీ కృష్ణయ్య

మన్సూరాబాద్, మార్చి 21: నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 19న జరిగిన ఓ యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. పాత కక్షల వల్లే ఈ హత్య జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. మృతుడు బతికి ఉంటే.. చంపుతాడన్న భయంతోనే హత్యచేసినట్టు పోలీసుల దర్యాప్తులో ముగ్గురు నిందితులు తెలిపారు. నాగోల్‌లోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్బీనగర్ ఏసీపీ ఏ.కృష్ణయ్య వివరాలు వెల్లడించారు. నాగోల్, బండ్లగూడ, ఈశ్వరిపురికాలనీలో డేరంగుల మల్లికార్జున్ అలియాస్ మర్డర్ మల్లి (28), చైతన్యపురి నివాసి కొప్పుల అర్జున్ యాదవ్ అలియాస్ అర్జున్ (41), బోడుప్పల్‌కు చెందిన ఓంకార్ (30), అంబర్‌పేటకు చెందిన మహేశ్ (34) స్నేహితులు. వీరు వేర్వేరు వాహనాలు డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నలుగురు స్నేహితుల్లో ఒకరైన మల్లికార్జున్ తరచూ మిగతా ముగ్గురిని బెదిరిస్తూ.. దాడులు చేశాడు. చాలా సందర్భాల్లో ముగ్గురిని చంపుతానని కూడా మల్లికార్జున్ బెదిరించాడు. గతంలో అర్జున్‌పై దాడి చేసిన ఘటనపై ఎల్బీనగర్ పీఎస్‌లో మల్లికార్జున్‌పై కేసు నమోదైంది. ఆ తర్వాత స్నేహితుల మధ్య గొడవలు మొదలయ్యాయి. దీంతో కక్ష పెరిగింది. మల్లికార్జున్ తరచూ తన ముగ్గురు స్నేహితులను బెదిరించి మద్యానికి డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు ఇవ్వకుంటే దాడిచేసి, చంపేస్తానంటూ బెదిరించాడు. మల్లికార్జున్ తీరు అర్జున్‌యాదవ్, ఓంకార్, మహేశ్‌కు నచ్చలేదు. ఎప్పటికైనా మల్లికార్జున్‌తో తమకు ముప్పు తప్పదని గ్రహించారు. మల్లికార్జున్‌ను అడ్డు తొలగించుకోకపోతే తమకు ప్రాణహాని ఉందని ముగ్గురు భావించి హత్యకు పథకం వేసుకుని అదును కోసం ఎదురు చూశారు.

ఆగడాలే హత్యకు దారి తీశాయి..

ఈనెల 18న అర్జున్‌యాదవ్ ఇంటికి వెళ్లిన మల్లికార్జున్ మద్యం కోసం డబ్బులు కావాలంటూ గొడవ పడ్డాడు. అనంతరం అదేరోజు రాత్రి మహేశ్‌తో కలిసి మద్యం తాగి.. ఆ మత్తులో మహేశ్‌ను కత్తితో పొడవగా.. అతడికి ఎనిమిది కుట్లు పడ్డాయి. దీంతో అర్జున్‌యాదవ్, ఓంకార్, మహేశ్ ఈ నెల 19న ఉదయం 11 గంటలకు రామంతాపూర్‌లోని ఓ బార్‌లో కలుసుకున్నారు. మల్లికార్జున్ తన మిత్రుడు అజయ్‌తో కలిసి నాగోల్‌లోని మూసీ వద్ద ఓ మద్రి చెట్టు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎల్బీ నగర్ ఏసీపీ కృష్ణయ్య

కింద కూర్చుని మద్యం తాగుతున్నట్టు తెలుసుకున్నారు. ముగ్గురు కలిసి కారులో అక్కడికి వెళ్లారు. మద్యం అయిపోవడంతో మరో బాటిల్ కోసం అజయ్ వైన్స్‌కు వెళ్లాడు. కారులో అక్కడికి చేరుకున్న అర్జున్‌యాదవ్, ఓంకార్, మహేశ్‌కు ఒంటరిగా ఉన్న మల్లికార్జున్ కనిపించాడు. ఒక్కసారిగా మల్లికార్జున్‌పై పడి కత్తితో గొంతుపై, పొట్టలో పొడిచి అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి తల్లి లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పోలీసులు మృతుడి తల్లి నుంచి కొంత సమాచారం సేకరించారు. 19న ఓ వ్యక్తి వచ్చి తన కుమారుడిని బైక్‌పై తీసుకువెళ్లిట్టు ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. పోలీసుల దర్యాప్తులో మల్లికార్జున్‌ను ఆ రోజు అజయ్ తీసుకెళ్లినట్టు గుర్తించారు. అజయ్ నుంచి సేకరించిన ఆధారాలు, ఇతర టెక్నికల్ ఎవిడెన్స్‌తో పోలీసులు నిందితులను గుర్తించి, గురువారం ముగ్గురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. మల్లికార్జున్ హత్యలో అజయ్ పాత్ర ఏమీ లేదని పోలీసులు తెలిపారు. మల్లికార్జున్‌తో తమకు ప్రాణహాని ఉండటం వల్లే హత్య చేసినట్టు పోలీసుల విచారణలో నిందితులు తెలిపారు. నిందితులపై రౌడీషీట్ ఓపెన్ చేయనున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల నుంచి కారు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో నాగోల్ ఇన్‌స్పెక్టర్ పరశురామ్, ఎస్సైలు శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్ అంటూ బెదిరించి.. దోపిడీకి పాల్పడుతున్న నేరస్తుడి అరెస్టు

సిటీబ్యూరో, మార్చి 21 (నమస్తే తెలంగాణ): ఒంటరిగా వాహనంపై వెళ్తున్న వారి ముందుకు వెళ్లి.. తనకు తానే కిందపడిపోతాడు.. నీవు నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందంటూ.. దౌర్జన్యానికి దిగుతూ అందినకాడికి అమాయకుల వద్ద నుంచి దోపిడీ చేస్తున్న ఓ నేరస్తుడిని నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాళ్ కథనం ప్రకారం.. ఓల్డ్‌బోయిన్‌పల్లికి చెందిన యెనుక ఇజ్ర శరాన్ వినీత్ గతంలో మైండ్‌స్పేస్‌లో ఉద్యోగం చేశాడు. చెడు అలవాట్లు, తాగుడుకు బానిసకావడంతో అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. ఆ తరువాత ఈజీగా డబ్బు సంపాదించేందుకు రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లే వాహనదారులను లక్ష్యంగా చేసుకున్నాడు. వాహనదారుడి వద్దకు వెళ్లి ప్రమాదం జరిగినట్లు నటించడం, ఆ తరువాత వాహనాన్ని వెంబడించి బాధితులను బెదిరిస్తున్నాడు. దౌర్జన్యంగా వాళ్ల నుంచి డబ్బులు దోచుకుంటున్నాడు. ఈ నెల 16వ తేదీ రాత్రి 11 గంటలకు బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హరీశ్ కుమార్ నిందితులు పల్సర్ వాహనంపై వెంబడించి ఆపాడు. నీ నిర్లక్ష్యమైన డ్రైవింగ్‌తో ప్రమాదం జరిగిందని బెదిరించాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఇంతలో అతడి ఫోన్‌ను లాక్కొని బలవంతంగా అతడి ఖాతాలోంచి జీపే ద్వారా రూ.16వేలు తన ఖాతాలోకి బదిలీ చేసుకున్నాడు. ఈ ఘటనపై బాధితుడు కార్ఖానా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో నిందితుడు పాత నేరస్తుడని, గతంలో బేగంపేట, బోయిన్‌పల్లి, ప్యాట్నీ, తాడ్‌బన్ ప్రాంతాల్లో ఇలాంటి దోపిడీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడయ్యింది. నిందితుడిని అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి బైక్, సెల్‌ఫోన్‌తో పాటు రూ. 20 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

17.40 లక్షలు స్వాధీనం

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 21: ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 17.40 లక్షల నగదును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు గురువారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. గురువారం రాత్రి శాస్త్రీపురం పరిధిలో వాహనాల తనిఖీలను నిర్వహిస్తుండగా.. మైలార్‌దేవ్‌పల్లి బృందావన్ కాలనీకి చెందిన ఆదిత్య తన కారులో రూ.17.40 లక్షల నగదు తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ డబ్బుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు చూపలేదని, ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ డబ్బును సీజ్ చేసినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★హైదరాబాద్ @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Ph: 9666607146. NT-2321

★మామిడి, జామ తోటల వెంచర్ అతి తక్కువ ధరలో... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 1 లక్షకే 1 గుంట భూమి. NIMZ ప్రాజెక్టు అతి దగ్గరలో... Cont: 8500664291-ఉష్మీ. NT-328105

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

PLOT FOR SALE

★వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గ॥లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

FLAT FOR SALE

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

WANTED

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె॥కాలర్; డే॥ఎంట్రీ; సె॥గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★I, SYEDA SHEEBA ZAHOORA, W/o. Sayed Zuber Peera Quadri Jahagirdar, R/o. Flat No. 403, City Spier, 12-2-790/62, Mehdipatnam, Ayodhya Nagar Colony, Asif Nagar, Hyderabad-500 028 have Changed My Minor Daughter Name from SAYEDA KHULOOD AYESHA JAGIRDAR to SAYEDA KHULOOD AYESHA JAHAGIRDAR for all purposes. NT-55357

★I, LAKALPURI SAVITRI, D/o. Lekkelapuri Geminiganesh Naidu, R/o. 6-2-658/1, Flat No. 101, Chintal Basti, Khairathabad, Hyderabad, Andhra Pradesh-500 004 have Changed My Name to NANDIKA GEMINIGANESH. NT-33272

★I, MYNAMPALLY CHANDRA SHEKAR, S/o. Gundala Venkat Rao, R/o. 1-5-45 Sri Laxmi Nagar Colony, Old Alwal, Secbad-500 010, have Changed My Name as GUNDALA CHANDRA SHEKAR. NT-328436

★I, GAYATRI ISHWAR BONDRE, R/o. 13-19/D-101, Nakshatra Apts., Siddhanthi, Shamshabad, R.R.-501 218, TS. Changed My Name MITALI MANGESH BODHMAGE, W/o. Mangesh Bodhmage. NT-327854

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, నిజాంబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

సిటీలో 144 : సీపీ కొత్తకోట

సిటీబ్యూరో, మార్చి 21 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నగరంలో 144 సెక్షన్‌ను విధిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా లైసెన్స్ ఆయుధాలు తీసుకెళ్లడం, కొత్త లైసెన్స్ జారీ చేయడం, ఎన్నికల్లో అభ్యర్థులకు మద్దతుగా ఆయుధాలను చూపించడం వంటి వాటిపై నిషేధం విధిస్తునట్లు తెలిపారు. ఆయుధ లైసెన్స్ దారులు లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలని నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. నగరంలో శాంతి, సమరస్యాలను కాపాడటంలో భాగంగా అన్ని అంశాలను స్క్రీనింగ్ కమిటీ పరిశీలిస్తుందన్నారు. నిబంధనల మేరకు ఆయుధాలను డిపాజిట్ చేయాలని సూచించారు. తిరిగి ఆ ఆయుధాలను జూన్ 6వ తేదీ తరువాతే తీసుకోవాలన్నారు. స్క్రీనింగ్ కమిటీ ఆదేశాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

సైబర్‌నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు.. ఉప్పల్‌కు చెందిన ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో, మార్చి 21 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు అందిస్తున్న ఉప్పల్‌కు చెందిన ఇద్దరిని సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నగరానికి చెందిన బాధితుడి ఫోన్ నంబర్‌ను వాట్సాప్‌లో గోల్డ్‌మన్ (ఇండియా) పేరుతో ఉన్న గ్రూప్‌లో యాడ్ చేశారు. సచ్చాస్ సెక్యూరిటీస్ ఇన్‌వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ పేరుతో ట్రేడింగ్ చేస్తున్నట్లు చెప్పి.. ఒక లింక్‌ను పంపించారు. ఆ లింక్‌ను క్లిక్ చేసిన బాధితుడు.. మొదట కొన్ని లాభాలు సంపాదించాడు. ఆ తర్వాత రకరకాల పేర్లు చెబుతూ బాధితుడిని రూ. 57,37,536 సైబర్‌ఫీటర్స్ మోసం చేశారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ మట్టం రాజు బృందం దర్యాప్తు చేపట్టి.. బాధితులు డిపాజిట్ చేసిన బ్యాంకు ఖాతాలను పరిశీలించారు. ఉప్పల్‌కు చెందిన తమనం సురేంద్ర, దామరచర్ల నరేశ్ బాబు బ్యాంకు ఖాతాల్లో బాధితుల డబ్బు డిపాజిట్ అయినట్లు గుర్తించారు. వీద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

నాలుగేండ్ల బాలుడి కిడ్నాప్

రెండు గంటల్లో గుర్తించిన పోలీసులు

దుండిగల్, మార్చి 21: సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగేండ్ల బాలుడి కిడ్నాప్ కలకలం సృష్టించింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు రెండు గంటల వ్యవధిలో కేసును ఛేదించారు. బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ ఆకుల వెంకటేశం కథనం ప్రకారం.. గాజులరామారంలోని ఓక్షిత్ హిల్‌వ్యూ కాలనీకి చెందిన బొల్లా రాజశేఖర్‌రెడ్డి, సుజాత దంపతులు. వీరి నాలుగేండ్ల కుమారుడు ఇషాన్‌రెడ్డి. సుజాతకు ఆరోగ్యం బాగలేకపోవడంతో ఈ దంపతులు గురువారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం సూరారంలోని మల్లారెడ్డి వైద్యశాలకు వెళ్లారు. ఉదయం పదిన్నర సమయంలో డాక్టర్ వచ్చాడు. సుజాత ఒక్కరే డాక్టర్ వద్దకు వెళ్లడం గమనించిన ఓ మహిళ.. మీ బాబును నేను చూస్తాను..! మీరు మీ భార్యతో వెళ్లి డాక్టర్‌కు చూపించండి. కావాలంటే మీ బాబు ఇషాన్‌రెడ్డికి మీ ఫోన్ ఇవ్వండి.. అని ఆమె చెప్పడంతో రాజశేఖర్‌రెడ్డి నమ్మాడు. ఆమె చెప్పినట్టుగానే భార్యతో కలిసి డాక్టర్ వద్దకు వెళ్లాడు. సరిగ్గా ఐదు నిమిషాల తర్వాత తిరిగి వచ్చి చూడగా.. ఇషాన్‌రెడ్డితో పాటు అక్కడున్న మహిళ, ఆమెతో ఉన్న ముగ్గురు పిల్లలు కనిపించలేదు. ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురైన రాజశేఖర్‌రెడ్డి దంపతులు తమ బాబు కోసం సుమారు గంటసేపు వైద్యశాల పరిసరాల్లో వెతికారు. ఫలితం లేకపోవడంతో వెంటనే సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కిడ్నాప్‌నకు గురైన ఇషాన్‌రెడ్డిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

సెల్‌ఫోన్ లోకేషన్ ఆధారంగా..

వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. బాలుడి ఫొటోలను సమీప పోలీస్ స్టేషన్‌లకు పంపించి, అప్రమత్తం చేశారు. బాలుడి వద్ద ఇషాన్‌రెడ్డి ఫోన్ ఉండటంతో ఫోన్ లోకేషన్‌పై దృష్టి పెట్టి, సదరు మహిళ సుచిత్ర చౌరస్తాకు చేరుకున్నట్లు గుర్తించారు. పోలీసుల కదలికలను గమనించిన సదరు మహిళ.. అక్కడి నుంచి సుభాష్‌నగర్ మీదుగా షాపూర్‌నగర్‌కు చేరుకున్నది. అక్కడ సైతం పోలీసులు తనిఖీలు చేస్తుండగా.. షాపూర్‌నగర్‌లోని సాగర్‌హోటల్ సమీపంలో ఉన్న ఆటోల అడ్డా వద్ద బాలుడిని వదిలి పెట్టి.. బాలుడి వద్దనున్న సెల్‌ఫోన్‌ను తీసుకుని పారిపోయింది. కొద్ది సేపటి తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. బాలుడు సురక్షితంగా దొరకడంతో పోలీసులు ఊపిరిపీల్చుకుని.. అతడిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఇషాన్‌రెడ్డి తల్లిదండ్రులతో పాటు పలువురు పోలీసులను అభినందించారు. బాలుడిని కిడ్నాప్ చేసిన మహిళను పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితురాలి వయస్సు సుమారు 40 ఏండ్లు ఉంటాయని పోలీసులు చెబుతున్నారు.

ఆటో కార్మిక నాయకుడు
కామ్రేడ్ కిరణ్ మృతి

నేడు జవహర్‌నగర్‌లో అంత్యక్రియలు

సంతాపం వ్యక్తం చేసిన సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్, బీఆర్‌టీయూ నాయకులు

సిటీబ్యూరో, మార్చి 21 (నమస్తే తెలంగాణ) : ఆటో డ్రైవర్ల హక్కుల కోసం పోరాడుతున్న ఆటో అండ్ మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ వి.కిరణ్ గురువారం అనారోగ్యంతో మరణించారు. ఈ మేరకు సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం.హన్మేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. వి. కిరణ్ స్వస్థలం నిజామాబాద్‌లోని సారంగాపూర్ గ్రామం. బతుకుదెరువు కోసం నగరానికి వలసొచ్చి ఆటోను జీవనాధారంగా ఎంచుకున్నాడు. 1997లో ఆటో యూనియన్ ప్రారంభించి.. ఆటో డ్రైవర్ల అభ్యున్నతికి కృషి చేశారు. తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించాడు. గతేడాది క్యాన్సర్ బారిన పడిన అతడు.. నిమ్స్‌లో చికిత్స పొందినా ఫలితం లేకపోవడంతో మృతి చెందాడు. ప్రగతి నగర్‌లోని అంబేద్కర్‌నగర్ శ్మశాన వాటికలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని హన్మేశ్ తెలిపారు. వి.కిరణ్